మోక్షిత విష్ణు ప్రియరెడ్డి వివాహ శుభకార్యానికి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

కూడేరు, నవంబర్ 20 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని గురువారం రోజున రాప్తాడు నియోజకవర్గం వైసిపి మాజీ ఎమ్మెల్యే, సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్న తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి కుమార్తె మోక్షిత విష్ణు ప్రియా రెడ్డి వివాహ మహోత్సవం 23-11-2025 న జరుగు వివాహ వేడుకకు కూడేరు మండల వైసీపీ నాయకులను ఆహ్వానించడానికి గురువారం రోజున కూడేరు మండల కేంద్రంలోని శివరావు ఫంక్షన్ హాల్ నందు గురువారం రోజు వివాహ శుభకార్యానికి మండల వైసీపీ నాయకులను ఆహ్వానించారు. అలాగే ఈ వివాహ వేడుకకు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హాజరవుతున్నందున ప్రతి ఒక్కరు వివాహ శుభకార్యానికి ప్రతి ఒక్కరు రావాలని ఆహ్వానించారు

టీచ్ టూల్ శిక్షణ కార్యక్రమం నిర్వహించిన ఎంఈఓ

కూడేరు, నవంబర్ 20 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీచ్ టూల్ అబ్జర్వర్ లకి జరుగుతున్న రెండు రోజుల టీచ్ టూల్ రిఫ్రెషర్ ట్రైనింగ్ సెంటర్ను కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్(సీఎంఓ) చంద్రశేఖర్, అసిస్టెంట్ ఏ ఎం ఓ నారాయణస్వామి శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించారు. వారు మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని పాఠశాలల్లో ఉపాధ్యాయుల బోధనను పరిశీలన చేసి విద్యాభివృద్ధిలో భాగస్వాములు కావాలని టీచ్ టూల్ అబ్జర్వర్లకు తెలియజేశారు. శిక్షణ కార్యక్రమంలో మండల విద్యాధికారి మహమ్మద్ గౌస్ మరియు మాస్టర్ ట్రైనర్స్ ఓబుళపతి, ఓబన్న మరియు టీచ్ టూల్ అబ్జర్వర్లు పాల్గొన్నారు

మిస్సింగ్ మైనర్ బాలికని గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు

పుట్టపర్తి, నవంబర్ 20 (అనంత ప్రభ)
శ్రీ సత్యసాయి జిల్లా గాండ్లపెంట మండలానికి చెందిన ఓ అమ్మాయి (16 సం.లు) మిస్సింగ్ అయినట్లు అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేశారు
సదరు మైనర్ బాలిక అనంతపురం ఆర్టీసీ బస్టాండులో తిరగాడుతుండగా స్థానిక త్రీటౌన్ పోలీసులు ఆరా తీశారు. వివరాలు కనుగొన్నారు. ఆ అమ్మాయి మిస్సింగ్ మైనర్ బాలికని గుర్తించి ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించారు

జగన్.. జైలుకెళ్లడం ఖాయం

ధర్మవరం, నవంబర్ 20 (అనంత ప్రభ)
అక్రమాస్తుల కేసుల్లో వైకాపా అధ్యక్షుడు జగన్ జైలుకు వెళ్లడం ఖాయమని భాజపా జాతీయ కార్యదర్శి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఆరేళ్ల అనంతరం తప్పని పరిస్థితుల్లో విచారణ నిమిత్తం కోర్టుకు వెళ్తూ కూడా నిసిగ్గుగా బలప్రదర్శనకు దిగడం జగన్ రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. తాను కోర్టుకు హాజరైతే సమస్యలు ఎదురవుతాయని కోర్టులను నమ్మబలికే ప్రయత్నంలో భాగంగానే హైదరాబాదులో గురువారం నానా హంగామా సృష్టించారని ఓ ప్రకటనలో మంత్రి సత్యకుమార్ ధ్వజమెత్తారు. ముందస్తు పకడ్బందీ ప్రణాళికతో ప్రజాబలం ఉందని చెప్పుకోవడానికి పెయిడ్ ఆర్టిస్టులతో ర్యాలీ నిర్వహించి హైదరాబాద్ వాసులను నానా ఇబ్బందులకు గురిచేశారని మండిపడ్డారు. విచారణలో భాగంగా కోర్టులకు హాజరయ్యే వారు వినయంగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. కానీ జగన్ రెడ్డిలో ఎటువంటి పశ్చాతాపం కనిపించడంలేని తెలిపారు. సీఎంగా తండ్రి ఉండడాన్ని అడ్డం పెట్టుకుని వేల కోట్ల రూపాయలతో అక్రమ ఆస్తులు అర్జించిన జగన్ కోర్టు కేసుల నుంచి తప్పించుకుని ఎంతోకాలం బయట తిరగలేరని పేర్కొన్నారు

జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ గారి ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్

పుట్టపర్తి , నవంబర్ 20 (అనంత ప్రభ)
రోడ్డు సేఫ్టీ, ప్రజల భద్రత కోసం జిల్లాలోని ప్రధాన రహదారులు, జంక్షన్లు వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు."ప్రజల భద్రత పోలీసుల ప్రధాన ధ్యేయం. నేరాలను అరికట్టడం, చట్ట ఉల్లంఘనలను నిరోధించడం కోసం జిల్లాలో వాహనాల తనిఖీలు ప్రతీరోజు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీలలో లైసెన్స్, రిజిస్ట్రేషన్... అలాగే హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగం వంటి అంశాలను పరిశీలిస్తున్నారు. మద్యం సేవించి వాహనం నడిపినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు పోలీసుల తనిఖీలకు సహకరించాలని, వాహన పత్రాలను ఎప్పుడూ వెంట ఉంచుకోవాలని, అలాగే అనుమానాస్పద వాహనాలు లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ని సన్మానించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి , నవంబర్ 20 (అనంత ప్రభ)
పుట్టపర్తికి భగవాన్ శ్రీ సత్యసాయి శతజయంతోత్సవాలకు విచ్చేసిన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కి, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కి గురువారం పుట్టపర్తి శాంతి భవన్ లో పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికిన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మంత్రులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పుట్టపర్తి నియోజవర్గం లో రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రోడ్లు భవనాల శాఖ మంత్రి జనార్దన్ రెడ్డినీ ప్రత్యేకంగా కోరారు. పుట్టపర్తి నియోజవర్గం లో పుట్టపర్తి అభివృద్ధికి రూ.10 కోట్లు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నియోజవర్గం లో కొన్ని ప్రాంతాలను పర్యాటక రంగంగా అభివృద్ధి చేసే విధంగా తగిన నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మంత్రి కందుల దుర్గేష్ ను కోరారు

కుష్టు వ్యాధి ఏ దశ లో ఐన నయమవుతుంది - డా.జయలక్ష్మి.డి యల్ ఏ టి ఓ.

అనంతపురం, నవంబర్ 20 (అనంత ప్రభ)
ఈ నెల 17 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా వైద్య మరియు ఆరోగ్యశాఖ సిబ్బంది చేత జరుగుతున్న లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపు ప్రోగ్రామ్ ను జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు టీబీ అధికారి డా జయలక్ష్మి తరిమెల మరియు కొర్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల పరిధిలో జరుగుతున్న కుష్టు వ్యాధి ఇంటింటి సర్వే విధానాన్ని పరిశీలించడం జరిగింది.
ఈ సందర్భంగా సర్వే నిర్వహించే వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు ముఖ్యంగా గ్రామాల్లో సర్వే సందర్భంలో ప్రజలు కు అవగాహన కల్పించాలని ఆదేశించారు కుష్టు వ్యాధి అతి సాధారణ వ్యాధి అని , 6 నెలలు లేదా ఒక సంవత్సరము పాటు మల్టీ డ్రగ్ థెరఫీ మందులు వాడితే ఏ దశ లో అయినా పూర్తి గా నయం అవుతుంది అని తెలపాలని కోరారు అలాగే ఈ సర్వే లో ఇంట్లో ఉండే ప్రతి ఒక్కరిని అప్రమత్తంగ స్క్రీనింగ్ చేయాలని స్పర్శ లేని మచ్చలు ఉన్న లేదా అనుమానపు లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు డాక్టర్ పరీక్షకు పంపాలని అక్కడ కుష్టు కేసు గా నిర్ధారణ అయిన తరువాత ఎం డి టి చికిత్స అందించాలని అలాగే వారికి పలు సూచనలు చేయాలని ఆ కుటుంబం లో ని వ్యక్తులకు సింగిల్ డోస్ రిఫార్మిన్ చికిత్స అందించాలని తెలిపారు ఇందులో డా వినోద్ కుమార్,డీఆర్ ఇందిరాప్రియదర్శిని,పి యం ఓ నాగన్న , సూపర్వైజర్ కేశవయ్య,నోడల్ పర్సన్ శ్రీదేవి , ఏ యన్ యం లు ,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పక్కా ఇల్లు నిర్మిస్తాం - దరఖాస్తు చేసుకోండి

రాయదుర్గం, నవంబర్ 20 (అనంత ప్రభ)
ఇల్లు లేని పేదలు ఈనెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. 2029 నాటికి ప్రతి ఒక్కరికి సొంతింటి కల నెరవేరుస్తామని స్పష్టం చేశారు. రాయదుర్గం ఆర్ అండ్ బి అతిథి గృహంలో గురువారం ఆయన రెవెన్యూ, హౌసింగ్ అధికారులతో విడివిడిగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... 2029 నాటికి ప్రతి పేద కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నది రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పమని వెల్లడించారు. అందుకు అనుగుణంగా యంత్రాంగాన్ని సమాయత్తం చేస్తున్నట్లు తెలియజేశారు. రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా 7518 మంది ఇంటి కోసం దరఖాస్తులు చేసుకున్నారని వివరించారు. అందులో ఇంటి స్థలాలు కలిగిన వారు 4799 మంది కాగా, ఇంకా పట్టాలు రానివారు 2749 మంది ఉన్నారన్నారు. ఇంటి పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్స్ ఇవ్వాల్సిన వారందరితో కలిపి దాదాపు 3వేల మందికి డిసెంబర్లో పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వబోతున్నట్లు పేర్కొన్నారు. ఓ పండుగ వాతావరణంలో పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. సొంత ఇల్లు అవసరమైన పేదలందరూ ఈ నెలాఖరులోగా సంబంధిత గ్రామ సచివాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఆ తర్వాత గడువు పెంపు ఉండదని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు. కావున సొంత ఇల్లు కావాలనుకున్నవారు గడువులోగా తమ దరఖాస్తులు సమర్పించాలన్నారు. వారందరికీ దశలవారీగా ఇంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు.

ఆర్థికేతర సమస్యలను వేగంగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఆర్డీఓ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని తాసిల్దార్లతో నిర్వహించిన సమావేశంలో రెవిన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఆయన వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ ఏడాదిన్నర కాలంలో ప్రజా ఫిర్యాదుల దినోత్సవంతో పాటు వివిధ సందర్భాల్లో ప్రజల నుంచి 4746 ఫిర్యాదులు స్వీకరించానన్నారు. పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు వాటిని సిఫార్సు చేయగా, 4016 పరిష్కరించినట్లు వివరించారన్నారు. ముఖ్యంగా తనకు అందిన ఫిర్యాదుల్లో రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలే అత్యధికంగా 70 నుంచి 75% ఉన్నాయన్నారు. రెవెన్యూ అధికారులు సంబంధిత సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఇప్పటి వరకు పరిష్కారానికి నోచుకోని ఆర్థికేతర సమస్యలను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు

ప్రపంచ వారసత్వ వారోత్సవాలు

అనంతపురం, నవంబర్ 20 (అనంత ప్రభ)
అనంతపురం ఈ రోజు అనంతపురం నగరం లో ఇంతచ్ ఆధ్వర్యములో జరిపిన "ప్రపంచ వారసత్వ వారోత్సవాలు-2025 లో భాగంగా డిస్ట్రిక్ట్ అర్చలోజికల్ మూసేమ్ లో జరిగిన స్టాంప్స్, కాయిన్స్ %డ% నోట్స్ ప్రదర్శనకు ముఖ్య అతిథి గా హాజరై అనంతరం అర్చలజీ ఏ. డి. శ్రీ స్వామినాయక్ గారి అహ్వానం మేరకు పాఠశాల విద్యార్థుల కోసం జరిపిన అవగాహనా సమావేశం లో విద్యార్థులకు విద్యాబుద్ధులు, పలు సూచనలు, సలహాలు ఇచ్చిన టీడీపీ నాయకులు కమ్మూరు నాగరాజుపాలుగోన్నారు.

శింగనమల మండల కేంద్రంలో ప్రజా దర్బార్ కార్యక్రమం

శింగనమల, నవంబర్ 20 (అనంత ప్రభ)
ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా.సింగనమల మండల కేంద్రంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సింగనమల గౌరవ శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ స్వాగతం పలికిన జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిడేగల కృష్ణమూర్తిలి ఎక్స్ జెడ్పిటిసి శాలిని దొర పార్టీ కన్వీనర్ గుత్తా ఆదినారాయణ సింగల్ విండో చైర్మన్ గుర్రం లక్ష్మీనారాయణ సీనియర్ నాయకులు గోరంట్ల మారుతి నాయుడు మాసుల చంద్రమోహన్ సి వెంకటేష్ ఉల్లికలు రంగారెడ్డి రహంతుల్లా దండు విజయ్ కుమార్ తరిమెల పెద్దిరెడ్డిసి వెంకటేష్ సింగనమల నాగముని ఉల్లికలు రంగారెడ్డి రహంతుల్లా సర్పంచ్ రాజు శ్రీనివాస్ నాయక్ కొయ్యగూర పెద్దన్న తదితరులు పాల్గొన్నారు

చేనేత కార్మికులకు నేతన్న నేస్తం అమలు చేయండి.

శింగనమల, నవంబర్ 20 (అనంత ప్రభ)
శింగనమల ప్రజాదర్బార్ లో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సిపిఐ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సి పి ఐ మండల కార్యదర్శి మధు యాదవ్. చేనేత మండల కార్యదర్శి నేసే మధు మేమరాండం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత కార్మికులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయాలని. నేతన్న నేస్తం కింద ప్రతి చేనేత కుటుంబానికి 25 వేల రూపాయలు కార్మికుల బ్యాంక్ ఖాతా కి వెంటనే జమ చేయాలని. ఆధరణ 0.3 పథకం ద్వారా చేనేత లబ్ధి దారులకి పని ముట్లు అందిచాలి. 90 శాతం సబ్సిడీతో బ్యాంకురుణాలు ఇవ్వాలని .చేనేత కార్మికుల సమస్యలు ప్రభుత్వ ద్రుష్టికి తీసుకు పోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి చేనేత నాయకులు సి పి ఐ సహాయ కార్యదర్శి చికెన్ బాషా.సి రాధాకృష్ణ యస్ శివశంకర్.రామాంజినేయులు.మధురెడ్డి. రవిరెడ్డి.హరి. చంద్ర. బయన్న .నర్సయ్య.దస్తగిరి. రామాంజినేయులు .పాల్గొనడం జరిగింది

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కి స్వాగతం పలికిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.

పుట్టపర్తి , నవంబర్ 20 (అనంత ప్రభ)
పుట్టపర్తి విమానాశ్రయంలో కేంద్ర జాతీయ రహదారులు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కి ఘన స్వాగతం పలికిన పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,రాష్ట్ర మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, కందుల దుర్గేష్ సవితమ్మ, సత్యకుమార్ , ఎమ్మెల్యేలు పరిటాల సునీత,ఎంఎస్ రాజు,బిజెపి నేత సోమ గుట్ట విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్,ట్రస్ట్ సభ్యులు.

ప్రశాంతి నిలయం సాయి కుల్వంత హాల్లో సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ,రాష్ట్ర మంత్రులు జనార్దన్ రెడ్డి ,కందులు దుర్గేష్ ,సత్యకుమార్ ,సవితమ్మ ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి ,పరిటాల సునీత ,ఎమ్మెస్ రాజు, బిజెపి నేత కేంద్ర నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ విష్ణువర్ధన్ రెడ్డి,

బాబా దర్శనం అనంతరం శ్రీనివాస గెస్ట్ హౌస్ లో సత్యసాయి జిల్లాలో జాతీయ రహదారులు ,రాష్ట్ర రహదారుల ప్రగతిపై కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తో పాటు రాష్ట్ర మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, కందుల దుర్గేష్, సవితమ్మ సత్యకుమార్ ఆర్ అండ్ బి అధికారులతో సమీక్ష నిర్వహించారు. సత్యసాయి జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న జాతీయ రహదారుల నిర్మాణం తోపాటు నూతన జాతీయ రహదారుల ఏర్పాటుపై పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యేలు పరిటాల సునీత,ఎంఎస్ రాజులు ఆయన నియోజకవర్గాల్లో రహదారుల పరిస్థితి పై కేంద్రమంత్రి నితిన్ గడ్కారీ రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. పుట్టపర్తి నియోజకవర్గంలో జరుగుతున్న జాతీయ రహదారుల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఎమ్మెల్యే పల్లె సిందురా రెడ్డి ప్రత్యేకంగా కోరారు. అలాగే సత్యసాయి జిల్లాలో పెనుగొండ జాతీయ రహదారి 44 నుంచి కొత్తచెరువు ,పుట్టపర్తి ,నల్లమాడ, ఓడి చెరువు మహమ్మదా బాద్ క్రాస్ , సి జి ప్రాజెక్టు కొక్కంటి క్రాస్ వరకు కదిరి టు చెన్నై జాతీయ రహదారికి కలపాలని కేంద్ర మంత్రిని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు. అలాగే పుట్టపర్తి నియోజకవర్గంలో నూతన ఆర్ అండ్ బి రోడ్లు మరియు పాడైన బీటీ రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేపట్టే విధంగా నిధులు కేటాయించాలని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి నియోజకవర్గంలో రహదారులు లేని వాటి వివరాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రికి లేఖ సమర్పించారు. పుట్టపర్తి నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు తప్పకుండా అందిస్తామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తోపాటు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి హామీ ఇచ్చారు.

అనంతరం పుట్టపర్తి నుంచి బెంగళూరుకు బయలుదేరిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ,రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఐడిసి రాష్ట్ర డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ ,సామకోటి ఆదినారాయణ, టిడిపి నాయకులు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రత్నప్ప చౌదరి గంగాధర్ నాయుడు, సురేష్ చౌదరి , బీసీ గంగన్న ,బిజెపి లాయర్ హరికృష్ణ జ్యోతి ప్రసాద్ , సునీల్ వైట్ల ,సూర్యనారాయణ ,కళ్యాణ్ కుమార్ , నారాయణ ,రామంజి ,జనసేన నేతలు తదితరులు పాల్గొన్నారు